Civil Services (Main)
Examination, 2026

**KVMS-U-TLG**

# తెలుగు / TELUGU

## పేపరు I / Paper I

## (సాహిత్యం) / (LITERATURE)

| | |
|---|---|
| నిర్ణీత సమయం : **మూడు** గంటలు | గరిష్ఠ మార్కులు : **250** |
| *Time Allowed : **Three** Hours* | *Maximum Marks : **250*** |

### ప్రశ్నాపత్రం నిర్దిష్ట సూచనలు

**ప్రశ్నలకు సమాధానాలు రాయడానికి ముందు దయ చేసి క్రింద పేర్కొన్న ప్రతి సూచనను జాగ్రత్తగా చదవండి :**

ఇక్కడ **ఎనిమిది** ప్రశ్నలను **రెండు భాగాలుగా** విభజించడమయ్యింది.

అభ్యర్థి మొత్తం మీద **ఐదు** ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వవలసి ఉంటుంది.

**ఒకటి, ఐదు** ప్రశ్నలు తప్పనిసరి. మిగిలిన వాటిలో ఏ **మూడింటి**కైనా ప్రతి భాగంనుండి కనీసం **ఒక** ప్రశ్నను ఎంపిక చేసుకొని రాయాలి.

ప్రతి ప్రశ్నకు లేదా ప్రశ్నలోని విభాగానికి కేటాయించిన మార్కులు ఆ ప్రశ్న పక్కనే సూచించడమయ్యింది.

సమాధానాలు తప్పనిసరిగా **తెలుగులోనే (తెలుగు లిపిలోనే)** రాయాలి.

ప్రశ్నలలో సూచింపబడిన పదపరిమితిని పాటించాలి.

వరుస క్రమంలో రాసిన ప్రశ్నలే పరిగణనలోకి వస్తాయి. కొట్టివేయకపోతే పాక్షికంగా రాసిన సమాధానాలు కూడ పరిగణనలోకి వస్తాయి. ప్రశ్న–జవాబు లఘు పత్రంలో ఖాళీగా విడిచి పెట్టిన ఏ ఒక్క పుటనుగానీ, పుటలోని కొంత భాగాన్నిగానీ తప్పనిసరిగా కొట్టివేయాలి.

### Question Paper Specific Instructions

***Please read each of the following instructions carefully before attempting questions :***

*There are **EIGHT** questions divided in **TWO SECTIONS**.*

*Candidate has to attempt **FIVE** questions in all.*

*Questions no. **1** and **5** are compulsory and out of the remaining, any **THREE** are to be attempted choosing at least **ONE** question from each section.*

*The number of marks carried by a question / part is indicated against it.*

*Answers must be written in **TELUGU (Telugu script)**.*

*Word limit in questions, wherever specified, should be adhered to.*

*Attempts of questions shall be counted in sequential order. Unless struck off, attempt of a question shall be counted even if attempted partly. Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.*

## SECTION A

**Q1.** **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

**(సమాధానం 150 పదాలకు మించరాదు)** *10×5=50*

(a) తెలుగు, తెనుగు, ఆంధ్ర పదాల పూర్వ పరాలను నిర్ణయించండి. *10*

(b) శాస్త్ర సాంకేతిక పదజాల కల్పనలో సమస్యలు ? పరిష్కారాలను తెలపండి. *10*

(c) తెలుగు భాషపై పార్సీ, ఉర్దు భాషా ప్రభావాన్ని తెలపండి. *10*

(d) అనువాద పద్ధతులను వివరించండి. *10*

(e) భాషా ప్రామాణికతను నిర్ణయించడంలోని సమస్యలను తెలపండి. *10*

**Q2.** **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :**

(a) తెలుగు భాషా ఆధునికీకరణలో భాషా, సాహిత్య ఉద్యముల పాత్రను వివరించండి. *20*

(b) ద్రావిడ భాషలలో తెలుగు భాష స్థానాన్ని విశిష్టతను చర్చించండి. *20*

(c) తెలుగు భాషలోని మాండలిక భేదాలను తెలపండి. *10*

**Q3.** **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :**

(a) తెలుగు వాక్యాల నిర్మాణంలోని ప్రధాన విభాగాలను తెలపండి. *20*

(b) తెలుగు భాషలోకి వచ్చిన ధ్వని, రూప పరిణాములను సోదాహరణ పూర్వకంగా చర్చించండి. *20*

(c) సంభాషణలో ప్రత్యక్ష, పరోక్ష పద్ధతులను వివరించండి. *10*

**Q4.** **అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :**

(a) వ్యవహారిక భాషా ఉద్యమంలో గిడుగు వేంకట రామమూర్తి చేసిన కృషిని విశదీకరించండి. *20*

(b) అనువాదంలో సాంస్కృతిక, జాతీయాలకు సంబంధించి ఎదురయ్యే సమస్యలను వివరించండి. *20*

(c) తెలుగువారి సాంస్కృతిక, సాహిత్య అభిలాషను రేడియో పెంపొందించిందా ? చర్చించండి. *10*

## SECTION B

**Q5. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

**(సమాధానం 150 పదాలకు మించరాదు) :** *10×5=50*

(a) ప్రాజ్నన్నయకాలంలో మార్గదేశి విభజన ఎలా ఉండేది ? *10*

(b) శివకవుల నాటి సాహిత్య ప్రక్రియలను గురించి వివరించండి. *10*

(c) తిక్కన తెలుగు పలుకుల విశిష్టతను వివరించండి. *10*

(d) ఎర్రన, నాచన కవిత్వాలను తులనాత్మకంగా విశ్లేషించండి. *10*

(e) జాతీయోద్యమంలో తెలుగు కవిత్వం నిర్వహించిన పాత్రను వివరించండి. *10*

**Q6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :**

(a) శ్రీనాథ పోతనల భక్తి తత్త్వాన్ని తులనాత్మకంగా విశ్లేషించండి. *20*

(b) అన్నమయ్య, త్యాగయ్య కీర్తనల తారతమ్యాలను వివరించండి. *20*

(c) నిత్యజీవితంలో జానపద కళల ప్రభావాన్ని వివరించండి. *10*

**Q7. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :**

(a) దక్షిణాంధ్ర వాఙ్మయాభివృద్ధిలో రఘునాథనాయకుని పాత్ర. *20*

(b) ఆంధ్రమహాభారత రచనకుముందున్న చారిత్రక, సాహిత్య నేపథ్యాన్ని వివరించండి. *20*

(c) కావ్యానికి ప్రబంధానికి ఉన్న భేదసాదృశ్యాలను సోదాహరణంగా వివరించండి. *10*

**Q8. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి :**

(a) తెలుగు కథానికాశిల్ప పరిణామాన్ని వివరించండి. *20*

(b) స్త్రీవాద కవిత్వం – జెండర్ స్పృహ. *20*

(c) యక్షగాన ప్రక్రియా వైశిష్ట్యాన్ని వివరించండి. *10*